తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(T MEDIA – Telugu Digital)

సామాజికం – ప్రజాపక్షం

అక్షరం ఆయుధం
వార్తే మార్గం

- నిజం నిష్పక్షపాతం
- సమాజం కోసం
- డిజటల్ యుగం
- సత్యం మా లక్ష్యం

www.tmedia.net.in

మంగళవారం, 3 నవంబర్ 2026





# కాకతీయ యూనివర్సిటీ హాస్టల్‌లో నాగుపాముల కలకలం

- పాములు, తేళ్లు, ఎలుకల బెడదతో విద్యార్థులు భయం
- నెలరోజుల క్రితం 14 మంది పీజీ విద్యార్థులకు ఎలుక కాటు
- ఫార్మసీ హాస్టల్‌లో తాజాగా నాగుపాము ప్రత్యక్షం
- గర్ల్స్ హాస్టల్‌లో D బ్లాక్‌లో కోబ్రారోజుల క్రితం మరో ఘటన

**వరంగల్ :** తెలంగాణలో ఉస్మానియా యూనివర్సిటీ తరువాత అంతటి ప్రత్యేకత కలిగిన కాకతీయ విశ్వవిద్యాలయాన్ని విషపురుగులు వణుకు పుట్టిస్తున్నాయి. ఒకవైపు పాములు, తేళ్లు ఇంకోవైపు ఎలుకలు విద్యార్థులను హడలెత్తిస్తున్నాయి. కనీస శుభ్రత లేకపోవడంతో పాములు పీకంగా హాస్టల్‌లోకే వస్తున్నాయి. ఎలుకలు హాస్టల్ గదిలోకి చొరబడి విద్యార్థులను రక్తి గాయపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

నెలరోజుల క్రితం కాకతీయ యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్ గదిలో విద్యార్థినిలను ఎలుకలు కరిమన ఘటనలో 14 మంది పీజీ విద్యార్థులు ఎలుక కాటుకు గురయ్యారు. తాజాగా, ఫార్మసీ హాస్టల్‌లో నాగుపాము ప్రత్యక్షం కావడంతో విద్యార్థుల్లో కలకలం రేపింది. హాస్టల్ పరిసరాల్లో తిరుగుతున్న పామును విద్యార్థులు గుర్తించారు.

గర్ల్స్ హాస్టల్‌లోని D బ్లాక్‌లో 15 రోజుల క్రితం బాత్ రూమ్ డోర్‌లో పాము ప్రత్యక్షమైంది. వరుస ఘటనల నేపథ్యంలో పర్మిట్ బిల్డింగ్ విద్యార్థులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హాస్టల్ పరిసరాల్లో చెత్త, ఆహారపు వ్యర్థాలు లేకుండా శుభ్రం చేయాలని, పాము కనిపిస్తే వెంటనే సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.

> “పాముల బెడద నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# స్టేషన్ మాస్టర్ ఉద్యోగాలకు రాత పరీక్ష




రైల్వే ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి నిర్వహించే ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులు పలు దశలను అధిగమించాల్సి ఉంటుంది. ముందుగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఆ తర్వాత కంప్యూటర్ బేస్డ్ అప్టిట్యూడ్ టెస్ట్ (CBAT) నిర్వహిస్తారు. అనంతరం ధృవపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా తుది ఎంపిక చేపడతారు.

## మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ

స్టేషన్ మాస్టర్ పోస్టులకు అభ్యర్థులను కింది దశల ద్వారా ఎంపిక చేస్తారు.

- మొదటి దశ : కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (CBT)
- రెండో దశ : కంప్యూటర్ బేస్డ్ అప్టిట్యూడ్ టెస్ట్ (CBAT)
- చివరి దశ : ధృవపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు

మొదటి దశ CBTలో అర్హత సాధించిన అభ్యర్థులకు మాత్రమే CBAT నిర్వహిస్తారు. అన్ని దశలలో అర్హత సాధించిన వారిని నిబంధనల ప్రకారం తుది ఎంపికకు పరిగణనలోకి తీసుకుంటారు.

# కే-హబ్‌కు వృధా ఖర్చు..!

# కోట్ల భవనం నిరుపయోగం




- మూడేళ్ల క్రితం ముగురు మంత్రుల ప్రారంభం
- రూ.15 కోట్లతో నిర్మాణం
- కార్యకలాపాలు లేక వృధా అవుతున్న కే-హబ్

**వరంగల్ :** కాకతీయ యూనివర్సిటీలో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కే-హబ్ వృథాగా మారింది. మూడేళ్ల క్రితం ఎంతో అర్భాటంగా హడావుడిగా ముగ్గురు మంత్రులు ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. కేయూ పీసీ, రిజిస్ట్రార్ కే-హబ్ పేరిట కోట్ల రూపాయల భవనం వృథాగా భర్త చేవారని విద్యార్థులు మండిపడుతున్నారు, హైదరాబాద్ తర్వాత వెంటో నగరమైన కేయూలో కే-హబ్ పేరిట కోట్ల రూపాయాలు కాంట్రాక్టర్, అధికారుల చేతుల్లోకి తప్ప విద్యార్థులకు ఉపయోగపడంది లేదని వాపోతున్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, స్టార్టవేలకు ప్రోత్సాహం కల్పించడం, ఉపాధి అవకాశాలకు లింకేజీ అవనంధానం చేయడం పంట లక్ష్యాలతో రూ.15 కోట్ల వ్యయంతో గునా నిధులతో రూపాదించిన కే-హబ్ భవనం మూడేళ్ల గడుస్తున్నా, అంచినేస్తాయిలో కార్యకలాపాలు ఎందుకు ప్రారంభం కాలేదనే ప్రశ్నలు వర్సిటీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. రునా నిధుల లక్ష్యం నెరవేరుతోందా..? ఈ భవనం విద్యార్థులకు ఎంతమేరకు ఉపయోగపమతోంచనే అంశంపై వర్సిటీ యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.